# వినూత్న ఆలోచనలను వెంచర్లుగా మార్చుకోవాలి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వినూత్న ఆలోచనలను విజయవంతమైన వెంచర్లుగా మార్చుకోవాలని నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసీ) డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానవక్తగా పాల్గొన్న అబ్దుల్ ఖాదర్

**నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డీఎం ఖాదర్**

మాట్లాడుతూ, భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, వర్ధమాన పారిశ్రామికవేత్తలకు ఎన్ఎస్ఐసీ అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, వ్యాపార నమూనాల అభివృద్ధి, నిధుల అవకాశాల గురించి అవగాహన కల్పించిన ఈడీసీ, ఎన్ఎస్ఐసీ విభాగాల ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి నాగశారద, సుమారు 200మంది బీటెక్, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అబ్దుల్ ఖాదర్





బహుమతులు ప్రదానం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**దిశ, కూకట్‌పల్లి:** జేఎన్‌టీయూహెచ్ స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వర్సిటిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయి పటేల్ పోషించిన చాణక్య నీతి ఎంతో గొప్పదని అన్నారు. వల్లభాయి పటేల్ చాణక్య నీతి ద్వారానే దేశంలోని 560 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, సాయి ధనుజ్, లక్ష్మి, సుజయ్, జయరాం, చైతన్య, రంజిత్, రాహుల్, హేమంత్ సిద్ధార్థ, నియాన్, రాజ్‌కుమార్, శ్రీనికేతన్, స్టాలిన్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

దిశ
Sat, 01 November 2025
https://epaper.dishadaily.com/c/78456132

# నేడు స్పాట్ ప్రవేశాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎంటెక్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈ నెల 1, 3వ తేదీల్లో స్పాట్ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి. బాలునాయక్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి ప్రవేశాల విభాగంలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌తో పాటు సుల్తాన్‌పూర్, జగిత్యాల కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లకు ఈ స్పాట్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.